# జనపదం
JANAPADHAM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | ఆదివారం 27 అక్టోబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 139




## సింగిల్ డీఏ

ఉద్యోగులకు దీపావళి కానుక

- కులగణనకు డెడ్ లైన్
- నవంబర్ 30 వరకు పూర్తిచేయాలని నిర్ణయం
- రూ.24,269 కోట్లతో మెట్రో రెండో ఫేజ్
- అతిపేదలకు ఇందిరమ్మ ఇండ్లు..
- ఉస్మానియా ఆస్పత్రికి గోషామహల పోలీస్ గ్రౌండ్
- వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధి పెంపు
- సెంట్రల్ వర్సిటీకి 211 ఎకరాల కేటాయింపు..
- సమావేశమైన మంత్రి మండలి
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేబినెట్

4



# పోయేకాలం...

## రాష్ట్ర సర్కార్ కు చెడు ఘడియలు..

రాష్ట్ర చరిత్రలోనే ఇదో మచ్చ. ఆ మాటకొస్తే ఇదే ఓ చరిత్ర. అవును మరి. నిజంగానే హిస్టరీయే. అదీ ఒక్క రకంగా కాదు., రెండు రకాలుగా ఓ ప్రత్యేకమే. ఆందోళనలను అదుపు చేయడం, ఆందోళనకారులను చెదరగొట్టడం వంటి పనులు చేయాల్సిన పోలీసులే ఆందోళనకు దిగడం ఓ రకమైన చరిత్ర అయితే.., రక్షకభటులు రోడ్డెక్కి న్యాయం జరగాలని, భార్యాపిల్లలు కూడాప్లకార్డులు పట్టి నిరసనలకు దిగడం మరోరకం. ప్రజా సర్కార్ చేతగానితనానికి తోడు ఒంటెత్తు పోకడతో వ్యవహరిస్తే వ్యవస్థలోని కొన్ని శక్తులు తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదనేదే చరిత్ర చెప్పిన గుణపాఠం. ఇప్పుడు బెటాలియన్ కానిస్టేబుళ్ల నిరసన ప్రదర్శనలు., వారి కుటుంబ సభ్యుల నినాదాల ఎపిసోడ్ తో కఠోర సత్యంగా తెలిసిపోయింది. ఇన్నాళ్లు ఎక్కడ గొంతెత్తితో నొక్కేసే యత్నాలు జరుగుతాయని, అప్పటితో ఆగకుండా తొక్కేసేందుకు కూడా వెనకాడని వ్యవస్థలున్నాయని భయపడిన పోలీసింగ్ ఇప్పుడు అన్నీ వదిలి., బతుకుదెరువు కోసం తెగించాలనే స్థాయికి చేరిన ఆనవాళ్లు వారి ఆవేదనను చూస్తే తెలిసిపోతున్నది.



### సీఎం తీరుతోనే రోడ్డెక్కారు..

- కానిస్టేబుల్స్ కుటుంబాలు బయటకు రావడానికి రేవంతే కారణం
- హోంశాఖ నిర్వహిస్తోన్న ముఖ్యమంత్రి ఫెయిల్ అయ్యారు..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి..

4



'సీఎం సారు..

### మా తల్లుల బాధ అర్థం చేసుకోండి"

- ఇబ్రహీంపట్నంలో రోడ్డెక్కిన పోలీస్ కుటుంబాలు
- సాగర్ రహదారిపై రాస్తారోకో.. బైఠాయింపు
- మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి మాటలతో తీవ్ర ఉద్రిక్తత

- రాష్ట్ర చరిత్రలోనే రికార్డు ఘట్టం..
- పోలీసులు రోడ్డెక్కడం దేనికి సంకేతం..
- మార్పు దిశగా వ్యవస్థ..?
- గొంతిప్పిన మౌనం..
- రోడ్డెక్కిన రక్షక భటులు...
- 'ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్' అమలు చేయాలని డిమాండ్..
- సీఎం సారు.. మా తల్లుల బాధ అర్థం చేసుకోండి..
- ఇబ్రహీంపట్నంలో పోలీస్ కుటుంబాల అభ్యర్థన..
- సాగర్ రహదారిపై రాస్తారోకో.. బైఠాయింపు

జనపదం, బ్యూరో

మౌనం గ్రహణాన్ని వీడింది. అన్నీ భరించిన ఓపిక కట్టలు తెంచుకుంది. పట్టుదలగా విధి నిర్వహణలో తలమునకలైన బాధ్యత తన కష్టాన్నీ గుర్తించమని గోడు వెల్లబోసుకుంటున్నది. ప్రాణాలు లెక్కచేయక.., కుటుంబాలను పట్టించుకోకుండా మరో ప్రాణికి అడ్డం పడే తమ ఇక్కట్ల గురించి దేవుడెరుగు కనీసం భార్యాపిల్లల గురించైనా ఆలోచంచండి అని వేడుకున్నది. వృత్తే దైవంగా భావించే పోలీసులు రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా యూనిఫామ్ తోనే న్యాయం కోసం రోడ్డెక్కింది. నిరసనకారులను తరిమి, నేతల రక్షణకు శ్రమించే ఖాకీ నిరసనకు దిగింది. రోడ్డుపై కూర్చుని జీవితాన్ని రోడ్డున పడేయొద్దని కోరింది. కొట్లాటలొద్దు.., లడాయి చేయాల్సిన అవసరమూ లేదు.., మాకు న్యాయం చేయండి చాలూ.. అని పెద్దలను అర్థించింది. ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్.. విధానాన్ని అమలు చేసి బుక్కెడు బువ్వ మనస్ఫూర్తిగా తినే అవకాశం కల్పించాలని బతిమిలాడింది.

**యూనిఫామ్ లో..**

మొట్టమొదటి సారి పోలీసులు నిరసనకు దిగారు. యూనిఫామ్ లో ఉండి మరీ తమకు న్యాయం చేయండని వేడుకున్నారు. ఎన్నో ఏండ్లుగా నలిగిపోతున్న బతుకులకు కాస్త ఊరట కల్పించండని బతిమిలాడారు. రాష్ట్ర మంతా ఒకే పోలీస్ విధానం(ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్) విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్నాళ్లు ప్రజాప్రతినిధులకు రక్షణగా, ప్రజలకు కాపాడే భటులుగా విధులు నిర్వహించి కానిస్టేబుళ్లు ఇప్పుడు తమ కుటుంబాలను రక్షించండి మహా ప్రభో అని సర్కార్ ను అడుక్కుంటున్నారు. గొడ్డు చాకిరీ చేశామో.., వెట్టిచాకిరే చేయించారోగానీ ఇప్పటికైనా తమను ఉద్యోగులుగా గుర్తించి, భార్యాపిల్లలతో గడిపేందుకు సమయం కుదిరేలా చూడాలని కోరుతున్నారు.

**సర్కార్ కు వ్యతిరేక నినాదాలు..**

తెలంగాణలోని బెటాలియన్ కానిస్టేబుళ్లు ప్రభుత్వంపై తిరుగుబావుటా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా ......(తరువాయి 4లో)

## తండ్రికొడుకులకు పదేళ్ల జైలు..?

### బీఆర్ఎస్ పాలనంతా అవినీతిమయం

2



- ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం ..
- కాళేశ్వరం కట్టాల్సిన అవసరం ఏం వచ్చింది.?
- విద్యుత్ ఛార్జీలు పెంచం..
- మంత్రి పొంగులేటి బాంబు కోసం నేనూ ఎదురుచూస్తున్నా..
- మంత్రి కొండా వ్యాఖ్యలు తప్పే..
- డిసెంబర్ లో ప్రజలు, పార్టీ శ్రేణులకు శుభవార్తలు
- ఢిల్లీలో మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చిట్ చాట్

## లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్



- ఇందిరమ్మ ఇళ్లపై అపోహలు వద్దు..
- అర్హులందరికీ న్యాయం చేస్తాం..
- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



4

## నగరాన్ని రక్షించండి..

- మూసీ పునరుజ్జీవం తర్వాత..
- డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి సుందరీకరణ చేపట్టండి
- ఇళ్లను కూల్చి మూసీని సుందరీకరిస్తామంటే ఒప్పుకోం
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్
- ముషీరాబాద్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## పరాకాష్టకు అసంతృప్తి..




- కొడంగల్ లోనే కాంగ్రెస్ లో లుకలుకలు..
- బీఆర్ఎస్ లో భారీగా చేరికలు..
- సీఎం సొంత నియోజకవర్గంలోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జనపదం, హైదరాబాద్ సిటీ

సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్ లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అనేక వర్గాల ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే... మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని స్పష్టంచేశారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన ....(తరువాయి 4లో)

## చూడకుండానే ఓకేనా..?

- కాళేశ్వరం కమిషన్ పై ప్రశ్నల వర్షం....
- పనుల పరిశీలన చేయకుండానే ఎస్సీసీ ఇవ్వడంపై ఆగ్రహం..
- చివర దశకు ప్రాజెక్ట్ విచారణ..
- హరీష్ రావు పాత్రపై వివరాల సేకరణ..
- కాళేశ్వరం కమిషన్ ఎంక్వైరీ.. కొట్టె సుధాకర్ రెడ్డి, సీఈ



జనపదం, హైదరాబాద్ బ్యూరో

పనులను పరిశీలించకుండానే కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ఎస్సీసీ ఇచ్చామని, అది కేవలం బ్రతిమిలాడితే ఇవ్వాల్సి వచ్చిందని సీఈ చెప్పిన సమాధానంపై కాళేశ్వరం కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తి చేసింది. ఈ మేరకు శనివారం ఏకదాటిగా విచారణ చెప్పారు. ఈ సందర్భంగా పలు విషయాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఎవరో వచ్చి పనులు పూర్తయ్యాయనగానే సర్టిఫికెట్ ఇచ్చేస్తారా, కనీసం చెక్ చేయకుండా సర్టిఫికెట్ ఇవ్వడమేంటన్నారు. సర్టిఫికెట్ జారీకి ముందు చెక్ చేయాల్సిన బాధ్యత మీపై లేదా అంటూ కమిషనర్ మండిపడ్డారు. అనంతరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేసుకునేందుకు అవకాశం ఉందా అని కమిషన్ ప్రశ్నించగా.. నిల్వ చేసుకోవచ్చని సీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. వ్యాప్కోస్కు డీపీఆర్ బాధ్యతలను టెండర్ లేకుండానే నామినేషన్ పద్ధతిలో కేటాయించారా అని కమిషన్ ప్రశ్నించగా, దానికి ప్రభుత్వ స్థాయిలోనే జరిగిందన్నారు. ఎవరు ఇచ్చారనేది మాత్రం తెలియడం లేదు అనంతరం ప్రభుత్వంలో ......(తరువాయి 4లో)

## ఛేజింగా.. గేమింగా..?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో అంతుచిక్కని సర్కార్ వ్యూహం
- ప్రధాన నిందితులు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు పాస్ పోర్టులు సీజ్
- అమెరికా నుంచి తీసుకురాకుండానే సీజ్ పై అనుమానాలు
- ప్రభాకర్ రావు హైదరాబాద్ లో ఉన్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం
- విదేశాలకు పారిపోకుండా పాస్ పోర్టులు సీజ్..?
- ఇండియాలోనే ఉన్నట్టు సీన్ క్రియేట్..?
- త్వరలోనే ప్రభాకర్ రావును అరెస్ట్ చూపించే అవకాశం
- ఉత్కంఠ రేపుతోన్న ఫోన్ ట్యాపింగ్ కలకలం

2



## ఆస్తులు కాపాడుకోవడానికే చేరికలు..

4

- ఎమ్మెల్యేలకు ఎలాంటి హామీలు ఇవ్వలేదు..
- గంగిరెడ్డి దూరమవడం బాధాకరం..
- పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్





## ఆర్టీసీ హోం డెలివరీ

**నేటి నుంచి ప్రారంభం**
**త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా సేవలు**
**మంత్రి పొన్నం ప్రభాకర్**

**జనపదం, సిటీబ్యూరో:** ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు లాజిస్టిక్స్ (కార్గో) సేవలను టీజీఎస్ ఆర్టీసీ విస్తరిస్తోంది. దీనిలో భాగంగా ఆదివారం హైదరాబాద్ లో పైలెట్ ప్రాజెక్టుగా పార్సిల్ల హోం డెలివరీ ప్రారంభించనుంది. హైదరాబాద్ లోని 31 ప్రాంతాల నుంచి హోం డెలివరీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్ల నుంచి హైదరాబాద్ లో ఎక్కడికైనా హోం డెలివరీ చేయవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్ఆర్టీసీ అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ప్రజలందరూ హోం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఛేజింగా.. గేమింగా..?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో అంతుచిక్కని సర్కార్ వ్యూహం
- ప్రధాన నిందితులు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు పాస్ పోర్టులు సీజ్
- అమెరికా నుంచి తీసుకురాకుండానే సీజ్ పై అనుమానాలు
- ప్రభాకర్ రావు హైదరాబాద్ లో ఉన్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం
- విదేశాలకు పారిపోకుండా పాస్ పోర్టులు సీజ్
- ఇండియాలోనే ఉన్నట్లు సీన్ క్రియేట్..?
- త్వరలోనే ప్రభాకర్ రావును అరెస్ట్ చూపించే అవకాశం
- ఉత్కంఠ రేపుతోన్న ఫోన్ ట్యాపింగ్ కలకలం

**జనపదం, క్రైమ్:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో కాంగ్రెస్ సర్కార్ వ్యూహం అంతుచిక్కడం లేదు. ఇప్పటికే ఈ కేసులో నిందితులుగా ఉన్న పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేసి.. జైల్లో పెట్టిన సర్కార్ ప్రధాన నిందితుల విషయంలో వ్యవహరిస్తోన్న తీరుపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఈ కేసులో ఏ1 ముద్దాయిగా ఉండి అమెరికాలో తల దాచుకున్న ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు లుక్ ఔట్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. తర్వాత వారిని రాష్ట్రానికి రప్పించేలా రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతూనే శనివారం అనూహ్యంగా వారి పాస్ పోర్టులను సీజ్ చేయించడం సంచలనం సృష్టించింది. కాంగ్రెస్ సర్కార్ కు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన ఈ కేసు వ్యవహారంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అనుమానాలకు తావిస్తున్నది. కాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభాకర్ రావు హైదరాబాద్ లోనే ఉన్నారంటూ గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ప్రచారానికి బలాన్ని చేకూర్చింది. తాజాగా ఇంటలిజెన్స్ మాజీ చీఫ్ పాస్ పోర్టు సీజ్ చేసిన ప్రభుత్వం విచారణ సమయంలో ఆయన దేశం విడిచి వెళ్లకుండా జాగ్రత్త పడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వ దూకుడు, వ్యూహాలు, అధికార, ప్రతిపక్ష పార్టీల కీలక నేతల ప్రకటనలను పరిశీలిస్తే అత్యంత ఉత్కంఠ, ఆసక్తి రేపుతున్న ఈ కేసుకు త్వరలోనే ముగింపు పలకనున్నట్లు స్పష్టమవుతున్నది. ఇదీలా వుంటే.. లుకౌట్ నోటీసు అందిన తర్వాత తెలంగాణ పోలీసులతో మాట్లాడిన ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి సహకరిస్తానని చెప్పారు. అదే సమయంలో ఇండియాకు వచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్న ఆయన తనను అరెస్ట్ చేయవద్దని కోరారు. అయితే సాధ్యమైనంత త్వరగా ఈ కేసుకు తెరదించాలని నిర్ణయించిన రాష్ట్ర సర్కార్ ప్రభాకర్ రావు డిమాండ్లను తలొగ్గింది. అయితే ప్రబాకర్ రావు వస్తున్నట్లు తెలిస్తే ఆయన ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందనే ఇంటలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఆయన్ను గుట్టుగా హైదరాబాద్ కు రప్పించి సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవ



హరించిన, ఫోన్లు ట్యాప్ చేయాలంటూ పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు ప్రచారం జరుగుతోన్న కేటీఆర్ తో పాటు మరో ముగ్గురు కీలక నేతల వివరాలు సేకరించి...ప్రభాకర్ రావును నేరుగా మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అప్పటి వరకు ప్రభాకర్ రావు అమెరికాలో ఉన్నారంటూ నమ్మించి.. ఆ తర్వాత దేశంలో ఇతర రాష్ట్రంలో తలదాచుకున్నారని క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

### సర్కారు చేతికి ట్యాపింగ్ చిట్టా..?

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన పూర్తి చిట్టా ప్రభాకర్ రావు ద్వారా ప్రభుత్వం చేతికి చిక్కినట్టు సమాచారం. ఇది వరకే అమెరికాలో లుకౌట్ నోటీసులు అందుకున్న ప్రభాకర్ రావు అప్పుడే రాష్ట్ర పోలీసులకు కొంత కీలక సమాచారం అందించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ పెద్దలు చెబితేనే పలువురు ప్రతిపక్ష, వ్యాపార వేత్తల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు అంగీకరించిన ఆయన ఎవరు అధికారంలో ఉంటే వారు చెప్పింది తమ లాంటి అధికారులు చేయాల్సిందేననే విషయాన్ని రాష్ట్ర పోలీసులకు వెల్లడించారు. అయితే అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ వెనక ఉన్న ప్రభుత్వ పెద్దల పేర్లను ప్రభాకర్ రావు పోలీసులకు తెలిపేందుకు నిరాకరించారు. తాజాగా ఈ కేసు వ్యవహారం కీలక మలుపులు తిరుగుతుండడం, ఏదో ఓ రోజు చర్యలు తప్పకపోవడంతో ప్రభాకర్ రావు అప్రూవల్ గా మారేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ క్రమంలో తాను హైదరాబాద్ కు వస్తున్నట్లు ప్రభాకర్ రావు ప్రభుత్వానికి సమాచారం అందించగా.. అధికారులు ఇటీవల ఆయన్ను రిసీవ్ చేసుకుని సురక్షిత ప్రాంతంలో తమ ఆధీనంలో ఉంచినట్లు ప్రచారం జరుగుతున్నది. ఇదీలావుంటే ఇప్పటి వరకు జరిగిన విచారణలో ప్రభాకర్ రావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, అదే పార్టీకి చెందిన మరో ముగ్గురు కీలక నేతల పేర్లను ప్రధానంగా ప్రస్తావించినట్లు సమాచారం. కాగా ఈ కేసు విషయంలో ఇప్పటికే అరెస్టయి జైల్లో ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ ఓఎస్డీ పి. రాధాకిషన్ రావు, భూపాలపల్లి మాజీ అడిషనల్ ఎస్పీ భుజంగరావు, మాజీ అడిషనల్ ఎస్పీ తిరుపతన్న ఇచ్చిన వాంగ్మూలాన్నీ పరిగణలోకి తీసుకుంటున్న ప్రభుత్వం దోషులపై చర్యలపై సిద్ధమవుతున్నది.

### ఫోన్ ట్యాపింగ్ లో ట్విస్ట్..!

ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు పాస్ పోర్టులు సీజ్.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాననిందితులుగా ఉన్న ఇంటలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మరో నిందితుడు శ్రవణ్‌రావుకు ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఊహించని షాకిచ్చింది. ఆ ఇద్దరి పాస్‌పోర్టులను రద్దు చేసింది. దాంతో అమెరికాలో తలదాచుకున్న వీళ్లిద్దరూ ఇప్పుడు బయటికిరాక తప్పదని తెలంగాణ పోలీసులు భావిస్తున్నా రు. అయితే ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావు పాస్‌పోర్టుల రద్దు అంశాన్ని హైదరాబాద్ పోలీసులు అమెరికాకు తెలియజేయనున్నారు. పాస్‌పోర్టుల రద్దు విషయం అమెరికాకు చేరితే వాళ్లిద్దరినీ బలవంతంగా దేశం నుంచి పంపించే అవకాశం ఉందంటున్నారు. అయితే ఈ విషయాన్ని నగర పోలీసులు ఇప్పటికే విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు నివేదించారు. కాగా ప్రభాకర్‌రావు, శ్రవ ణ్‌రావుపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అ య్యాయి. ఇప్పుడు రెడ్‌కార్నర్ నోటీస్ ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ కాప్స్ పంపిన నివేదికను సీబీఐ ఇప్పటికే ఇంటర్ పోల్‌కి పంపింది . దీంతో అతి త్వరలోనే కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తున్నది.



## మినీ మేడారం డేట్స్ ఫిక్స్

**ఫిబ్రవరి 12 నుంచి 15 జాతర**

**జనపదం, ములుగు:** వచ్చే ఏడాది 2025లో జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మినీ జాతర (మండె మెలిగే పండగ) తేదీలను శనివారం అమ్మవార్ల పూజారులు ఖరారు చేశారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల పూజారులు అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆదివాసీ సంస్కృతీసంప్రదాయాల ప్రకారం మినీ జాతర తేదీలపై పెద్దలతో కలిసి చర్చించారు. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నాలుగు రోజులు పాటు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించారు. మినీ జాతర( మండెమెలిగే పండగ)ను పురస్కరించుకొని అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురావడం మినహా మహాజాతరలో నిర్వహించినట్లుగానే పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పూజారులు కొక్కెర కృష్ణయ్య, భోజారావు, కాక సారయ్య, కిరణ్, రమేశ్, అరుణ్‌కుమార్, అమృతమ్మ పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవనం చేద్దాం..

- గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం

**జనపదం, భూదాన్ పోచంపల్లి:** మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల సంక్షేమం ప్రతిపక్షాలకు అవసరం లేదని, మూసీ పునరుజ్జీవనంపై ప్రతిపక్షాలు అనవసరమైన రాద్ధాంతాలు చేస్తున్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ పునరుజ్జీవనానికి మద్దతుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి నుంచి ముక్తానంతారం గ్రామాల మధ్య గల మూసీ బ్రిడ్జి వరకు రైతులు కులవృత్తులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రైతులు కులవృత్తుల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీని ఏనాడూ పట్టించుకోలేదని, కేసీఆర్ దుర్మార్గపు పాలన వల్లే మూసీకి ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును డీపీఆర్ లు లేకుండా కట్టి ఆగం చేశారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూసీనదిని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ద్వారా ప్రక్షాళన చేయాలని సంకల్పించిందని అన్నారు. నదికి ఇరువైపులా షాపింగ్ మాల్స్ కట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తోందని అన్నారు. అయితే, ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విధంగా కార్యక్రమం చేస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నాయని ఎంపీ అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాల ప్రజలు,చేతి వృత్తుల వారు మురికి కూపం నుండి రక్షణ కల్పించేందుకు డబల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం మురికి ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ నదిలోని నీళ్లను మూగజీవాలు కూడా తాగే పరిస్థితి లేదని, నదిలోని చాపలను అమ్ముకునే పరిస్థితి లేదని, మూసి పరివాహక ప్రాంతాల్లో పండించే పంటను కూడా అమ్ముకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మూసి ప్రక్షాళనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

### ప్రక్షాళన రైతుల చిరకాల వాంఛ

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

మూసీ ప్రక్షాళన రైతుల చిరకాల వాంఛ అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రకు రైతులు కుల వృత్తుల నుండి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. గతంలో స్వచ్ఛమైన నీరు నదిలో ప్రవహించేదని, మూసి కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాలలో పండించిన ధాన్యాన్ని, నదిలోని చేపలను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. మూసీని ప్రక్షాళన చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సహసోపేత నిర్ణయమని అన్నారు .ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్

- ఇందిరమ్మ ఇళ్లపై అపోహలు వద్దు..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**జనపదం,హైదరాబాద్ సిటీ:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్ ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఆయన పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను చేయాలని సూచించారు. మంత్రి సూచనల ప్రకారం యాప్‌లో కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వాడుకోవాలని సూచించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

## ఓయూ పరిధిలోని పరీక్షల తేదీలు ఖరారు..



**జనపదం, బ్యూరో:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య ద్వారా అందించే అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్, అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ మ్యాథ్స్/ఈఎల్‌టీ/బీఎం, డిప్లొమా, అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ వేదిక్ ఆస్ట్రాలజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలను వచ్చే నెల 12వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## గ్రూప్-1లో మళ్లీ కాపీయింగ్

**స్పాట్ వాయిస్, హైదరాబాద్:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో శనివారం కాపీయింగ్ ఘటన చోటు చేసుకుంది. నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీలో ఓ అభ్యర్థి చిట్టీలు తీసుకొచ్చారు. ఎగ్జామ్ ప్రారంభమైన కాసేపటికే సదరు అభ్యర్థి కాపీ కొడుతుండగా, ఎగ్జామినర్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పరీక్ష నుంచి డీబార్ చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం సీవీఆర్ కాలేజీలో కాపీయింగ్ ఘటన మరువక ముందే.. శనివారం నారాయణమ్మ కాలేజీలో కాపీయిం గ్ ఘటన చోటు చేసుకోవడం కలకలం రేపింది.

# తండ్రీకొడుకులకు పదేళ్ల జైలు..?

- బీఆర్ఎస్ పాలనంతా అవినీతిమయం
- ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం ..
- కాళేశ్వరం కట్టాల్సిన అవసరం ఏం వచ్చింది.?
- విద్యుత్ ఛార్జీలు పెంచం..
- ఏ కేసునూ నీరుగార్చే ప్రయత్నం చేస్తలేం
- త్వరలోనే కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- మంత్రి పొంగులేటి బాంబు కోసం నేనూ ఎదురుచూస్తున్నా..
- మంత్రి కొండా వ్యాఖ్యలు తప్పే..
- డిసెంబర్ లో ప్రజలు,శ్రేణులకు శుభవార్తలు
- ఢిల్లీలో మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చిట్ చాట్

**జనపదం, న్యూఢిల్లీ:** గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్, ఆయన తనయుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అవినీతి, అక్రమాలకు పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న పీసీసీ చీఫ్ శనివారం అక్కడి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు గత ప్రభుత్వ పాలన అంతా అవినీతి, అక్రమాలమయమే అన్నారు. రూ. వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం పనికి రాకుండాపోయిందన్న పీసీసీ చీఫ్.. అంత ఖర్చు చేసి ఆ ప్రాజెక్ట్ నిర్మించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఛత్తీస్ గడ్ తో జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపించిన ఆయన ఇప్పుడు తక్కువ ధరకే కరెంట్ దొరుకుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతుందనే విషయం అవాస్తవమన్నారు. అసలు విద్యుత్ చార్జీలు పెంపు ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ పాలనపై అసత్య ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉందన్న పీసీసీ చీఫ్ గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రూ.8లక్షల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా తాము ఏ పథకాన్నీ ఆపలేదని వివరణ ఇచ్చారు. మిగిలిన పథకాలను త్వరలోనే గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు.

### ఎక్కువ రుణమాఫీ..

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విడతాల వారిగా చేసిన దానికంటే.. తమ ప్రభుత్వం ఎక్కువ రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఆరు నూరైనా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. పథకాలను ఎగొట్టాలనే ఆలోచన తమ ప్రభుత్వానికి అసలు లేదన్నారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్న పీసీసీ చీఫ్.. ఆ సమావేశానికి ఏఐసీసీ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు వివరించారు. చివరగా డిసెంబర్‌లో రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు కొన్ని శుభవార్తలు వినిపిస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



### నిక్కచ్చిగా సీఎం..

పాలన పర నిర్ణయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి నిక్కచ్చిగా ఉన్నారన్నారు. తన తమ్ముడు తిరుపతి రెడ్డి ఇల్లు ఆక్రమిత భూమిలో ఉంటే దాన్ని కూల్చమని అధికారులను ఆదేశించిన విషయాన్ని మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు.కానీ కోర్టు ఆదేశాలతోనే తిరుపతిరెడ్డి ఇంటి కూల్చి వేతకు బ్రేక్ పడిందన్నారు. భవిష్యత్ తరాల కోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన చేపడుతున్నామన్న ఆయన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వాటి ప్రభావం ఉండబోదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగిందన్న పీసీసీ చీఫ్ వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టినట్లు వివరించారు. విడతల వారీగా మూసీ ప్రక్షాళన చేస్తున్నామన్నారు. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామనీ అందుకు హైడ్రా, మూసీపై సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరగదని అధికారులు చెప్పిన ట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపులపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టుదే తుది నిర్ణయన్నారు. జీవన్ రెడ్డికి వివరించిన తర్వాతే జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నామని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డికి పార్టీ అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు సామాజిక మాధ్యమాల్లో తమ ప్రభుత్వం పై అనైతికంగా విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయేలా విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతున్నారని మండిపడ్డారు. వారిని పట్టుకుందామంటే.. పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ అకౌంట్లు నడుపుతున్నారని ఆరోపించారు.

### కేసీఆర్ ఎక్కడా..?

ప్రతిపక్ష నేత కేసీఆర్ గత పది నెలల నుంచి కనబడటం లేదని పీసీసీ చీఫ్ సెటైర్లు వేశారు. అసలు ఆయన ఎక్కడున్నారని ప్రశ్నించిన ఆయన ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష నేత హోదా కు ఆయన న్యాయం చేయడం లేదని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ లో చేరికలుంటాయని చెబుతున్న ఆ పార్టీ నేతల వ్యాఖ్యలపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్ అసలు ఆ పార్టీలో ఏముందని చేరతారు..? ఎవరిని చూసి చేరుతారని ప్రశ్నించారు.

### అన్ని కేసులపై విచారణ, చర్యలు..


గత ప్రభుత్వలో జరిగిన ప్రతి అక్రమం, వెలుగుచూసిన ప్రతి అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణతో పాటు చర్యలు తీసుకుంటుందని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదన్న ఆయన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇతర కేసులపై కచ్చితంగా విచారణ ఉంటుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారమనీ దానికి కేంద్ర చట్టలు వర్తిస్తాయన్నారు. వాటికి తగ్గట్టు శిక్ష ఉంటుందని చెప్పారు.

### చేరికలు ఆగలేదు...

కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర ఆగలేదన్న ఆయన రాష్ట్ర ఆదాయం సైతం ఏమాత్రం తగ్గలేదని పీసీసీ చీఫ్ చెప్పారు. గతంలో ఉన్న పరిస్థితులే ఇప్పుడూ ఉన్నాయన్నారు. కొత్త పాత కలయికతో పార్టీలో కొత్త ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమేననీ అయితే వాటిని సర్దుబాటు చేస్తున్నట్లు మహేశ్ కుమార్ వివరణ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు వారి పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటున్నారన్నారు. కానీ త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయన్న ఆయన అవి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరే వారివి అన్నారు. కేటీఆర్‌తో సన్నిహితంగా ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎ మంత్రివర్గ విస్తరణ అధిష్టానం, సీఎం చేతుల్లో ఉందన్న ఆయన ప్రస్తుతం ఆ వ్యవహారంలో కొన్ని ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయన్నారు.

### బాంబ్ కోసం ఎదురుచూస్తున్నా..

మంత్రి పొంగులేటి చెప్పిన పొలిటికల్ బాంబ్‌ల కోసం తానూ ఎదురుచూస్తున్నానని పీసీసీ చీఫ్ చె ప్పారు. అవి ఎప్పుడు పేలుతాయో తమకు తెలియదన్నారు. కానీ పేలడం మాత్రం ఖాయమనిపిస్తుందని చెప్పారు. మహిళా మంత్రి కొండా సురేఖ వ్యక్తుల పేర్లు తీసుకోని మాట్లాడడం సబబు కాదని అభిప్రాయపడ్డ మహేశ్ కుమార్ గౌడ్ కొందరు కావాలనే పాత ఆడియా క్లిప్ లీక్ చేశారన్నారు. ఆమెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంలో సురేఖ అలా మాట్లాడారని చెప్పారు. 2029 ఎన్నికలు తమకు కీలకం కాబోతున్నాయన్న ఆయన అప్పుడు రాష్ట్రం, కేంద్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జో స్యం చెప్పారు. తీన్మార్ మల్లన్న బీసీల విషయంలో కొంత డివియేట్ అవుతున్నారనీ ఆయనతో తాను, పార్టీ వ్యవహారా ల ఇంఛార్జీ దీపాదాస్ మున్షి మాట్లాడామన్నారు. త్వర లోనే అన్ని సమస్యలు సర్దుకుంటాయని చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సి ఉన్న కమిటీలను నెల రోజుల్లో వేస్తామన్నారు.



## టీడీడీ వచ్చిన తర్వాతే సిఫార్స్ పరిశీలన

**జనపదం, బ్యూరో:** తిరుమలలో తెలంగాణ నుంచి వచ్చే సిఫార్సు లేఖల స్వీకరణపై స్పష్టత వచ్చింది. టీటీడీకి కొత్త బోర్డును నియమించిన తరువాతే తెలంగాణ నుంచి వచ్చే అన్ని సిఫార్సు లేఖలను స్వీకరిస్తామని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఆయన శనివారం యాదాద్రిలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో భాస్కర్ రావు, ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం లడ్డు ప్రసాదం, స్వామి వారి చిత్ర పటాన్ని ఆలయ ఈఓ భాస్కర్ రావు అందజేశారు. తిరుమల తరువాత చాలా మంది భక్తులు దర్శించుకునే యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని మంత్రి హోదాలో దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని వాసంశెట్టి సుభాష్ అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సిఫార్సు లేఖల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా టీటీడీకి నూతన బోర్డు నియామకం తరువాత వాటిని స్వీకరించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

## వీఎన్ఆర్ పై హస్తం నజర్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఛాన్స్ ఇచ్చేందుకు రెడీ..!
- నరేందర్ రెడ్డికి కబురు పంపిన అధిష్టానం
- హుటాహుటిన ఢిల్లీకి పయనం



**జనపదం, కరీంనగర్:** కోడ్ కూయకముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల హీట్ పెరిగింది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుంచి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరపున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది.

### మద్దతు పెరగడంతో..

నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు, న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తోంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడంతో అక్టోబర్ లో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై ఫోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. అయితే గెలుపు గుర్రంగా కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డికి శనివారం కబురుపంపింది. దీంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు అటు నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమైంది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



## వచ్చే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

- గ్రామాల వారీగా కార్యాచరణ సిద్ధం చేయాలి
- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం

**జనపదం, హైదరాబాద్** : వచ్చే వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఆ దిశగా గ్రామాల వారీగా కార్యచరణ సిద్దం చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మిషన్ భగీరథ ఈఎన్సీ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షను మంత్రి సీతక్క నిర్వహించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాగు నీటి సరఫరా, రాబోయే వేసవి సన్నద్ధతపై సమీక్ష జరిగింది. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రిజర్వాయర్లు, నదులు, తాగునీటి వనరుల నీటి మట్టం స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చేతి పంపులు, సింగిల్ ఫేజ్ పంపులు, త్రీ ఫేజ్ పంపుల మరమ్మతులు చేసి ఫంక్షనల్ స్టేజ్ కి తీసుకురావాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు, ప్రత్యామ్నాయంగా పై స్థానిక వనరుల నీటి నాణ్యతను పరీక్షించాలని, ఆ తర్వాతే అట్టి నీటిని ఇంటింటికి సరఫరా చేయాలని సూచించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన తాగునీటి సరఫరా చేయాలన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ ఒక్కరికి స్వచ్ఛమైన,శుద్ధిచేసిన తాగునీటిని అందించడం మిషన్ భగీరథ ఇంజినీర్ల బాధ్యత అని అన్నారు. ప్రతి రోజూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తాగు నీటి సరఫరాను అందించాలని సూచించారు. పైపులైనులు లీకైనా, పగిలినా వెంటనే వాటిని రిపేరు చేసి నీటి సరఫరాను 24 గంటలలో పునరిద్ధరించాలని అన్నారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, అతిసారం కేసుల విషయంలో అప్రమత్తతో ఉండాలన్నారు. గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంకులలో ప్రతీరోజూ క్లొరినేషన్ చేయాలని , ప్రతి 10 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్ర పరచాలని, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.



## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం

- మార్గదర్శకాల రూపకల్పనపై చర్చ

**జనపదం, హైదరాబాద్** : రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరుకు అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ప్రథమ సమావేశం శనివారం హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనంలో జరిగింది. మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమీర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్ ఆర్ రవికాంత్ రెడ్డి , నవ తెలంగాణ పత్రిక సీనియర్ ఫోటో జర్నలిస్ట్, కె.నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలను, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా కమిటీ చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుంచి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్ (ఎంఆర్) కు అందజేయాల్సిందిగా కోరింది.

## అనుమతిలేని నిర్మాణాలను కూల్చివేస్తాం..

- తప్పుడు సమాచారంలో పర్మిషన్ తీసుకున్న వాటిపై చర్యలు తప్పవు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



**జనపదం, హైదరాబాద్** : సర్వే నంబర్లు మార్చి తప్పుడు సమాచారంతో అనుమతులు తీసుకొని భూములు, చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై హైడ్రా చర్యలు తప్పకుండా ఉంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. అలాగే హైడ్రా కూల్చివేతల తర్వాత ఆ వ్యర్థాలను సదరు బిల్డరే తొలగించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని, ఈ విషయంలో పలువురు బిల్డర్లు, యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కొంతమంది నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తుండగా మరికొంత మంది అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హైడ్రా ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం రంగనాథ్ ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు హైడ్రా ముందుకు సాగుతుందన్నారు. చెరువులకు పునరుజ్జీవనం ఇచ్చేందుకు హైడ్రా చేస్తున్న ప్రయత్నాల్లో దానిపై తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులున్న భవనాలను హైడ్రా కూల్చదని రంగనాథ్ పునరుద్ఘాటించారు. అలాగే భవన నిర్మాణాల వ్యర్థాల తొలగింపు ప్రక్రియను పూర్తిగా టెండర్ల ద్వారానే పిలిచి అప్పగించామని, ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లోని వ్యర్థాల్లో ఇనుప చువ్వల తరలింపుపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఖండించారు. నగరంలో ట్రాఫిక్, వరద నీటి సమస్య పరిష్కారానికి కూడా హైడ్రా చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.



# స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటులో మరో ముందడుగు

- భవన నిర్మాణానికి ముందుకొచ్చిన మెఘా సంస్థ
- సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్ల కేటాయింపు
- ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో త్వరలోనే పనుల ప్రారంభం
- సీఎం రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధుల బృందం భేటీ

**జనపదం, హైదరాబాద్ ప్రతినిధి** : యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన ఈ స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) సంస్థ ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్ లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు కంపెనీ ముందుకు వచ్చింది.

**మెఘా ప్రతినిధుల బృందం భేటి**

శనివారం సచివాలయంలో సీఎంరేవంత్ రెడ్డితో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరి పింది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ చర్చలు జరిపింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ ని ర్మాణం చేపడుతామని ప్రకటించింది. ఈ సందర్భం గా యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభు త్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చే సుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమా రి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజ న్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సు బ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు.

**57 ఎకరాల విస్తీర్ణంలో**

హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలంలో మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్ట్ లోనే యూనివర్సిటీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడ అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## కేటీఆర్ జాగ్రత్తగా మాట్లాడు..

- అహంకార, బలుపు వ్యాఖ్యలు సహించేది లేదు
- ఎమ్మెల్యే కడియం వార్నింగ్



**జనపదం, జనగామ** : పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన టీఆర్ఎస్ పార్టీ నేతలు ఇతరులను రాజకీయ వ్యభిచారులని సంబోధిస్తున్నారని, కేటీఆర్ జాగ్రత్తగా మాట్లాడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేటీఆర్ కు వార్నింగ్ ఇచ్చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల చట్టం వచ్చిన తర్వాత ఎందరో పార్టీ మారారన్నారు. పార్టీ ఫిరాయింపులపై కోర్టు తీర్పులకు కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్ అహంకార, బలుపు వ్యాఖ్యలు సహించేది లేదన్నారు. గురివింద గింజ కింద నలుపు ఎరుగది అన్నట్లు తన కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ముందు నీ ఆస్తులు ఎంత, ఇప్పుడు ఎంతో ప్రజలకు చెప్పాలని శ్రీహరి డిమాండ్ చే శారు. 2014 లో పార్టీ మారిన తలసాని శ్రీనివాస్ యాదవ్ కు 2018 లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సబిత ఇంద్రారెడ్డికి మంత్రి పదవులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు తెర లేపిందే టీఆర్ఎస్ అనే విషయాన్ని విస్మరించొద్దు అన్నారు. నీ అయ్య పార్టీలు మారిందు అంటే కేసీఆర్ కూడా రాజకీయ వ్యభిచారేనా అని ప్రశ్నించారు.ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా పని చేసేందుకు పార్టీ మారా తప్ప పదవుల కోసం, పైసల కోసం కాంగ్రెస్ లో చేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మహా స ముద్రం అని గ్రూపులు వర్గాలు ఉండడం సహజం. కానీ నియోజకవర్గంలో అందరిని కలుపుకొని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, చిల్పూర్ అధ్యక్షుడు సురేష్, బుర్ల శంకర్, జీడి రమేష్, పోగుల సారంగపాణి, కనకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడికి రిమాండ్



**జనపదం, నాగర్ కర్నూలు** : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట సివిల్ కోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మహబూబ్ నగర్ క్రిస్టియన్ పల్లి శివారులో సర్వేనెంబర్ 523 లో ఉన్న ప్రభుత్వ భూమిని తప్పుడు ధృవీకరణ పత్రాలు, సంతకాలతో ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరిపిన వ్యవహారంలో మొత్తం నలుగురిపై మహబూబ్ నగర్ రూరల్ పోలీసులు గత నెల 2ర కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ ఫోర్ నిందితుడిగా ఉన్న శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం పోలీసులు శ్రీకాంత్ గౌడ్ అచ్చంపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. దీంతో శ్రీకాంత్ గౌడ్ ను మహబూబ్ నగర్సబ్ జైలుకు తరలించారు. పోలీసులు నిందితుల్లో దేవా, మునగాల శెట్టి రాముడు, ఇప్పటికే రిమాండ్ కు తరలించారు. కాగా, మహబూబ్ నగర్ న్యాయమూర్తి శిక్షణలో ఉండడంతో అచ్చంపేట న్యాయమూర్తికి బాధ్యతలు ఇవ్వడంతో శ్రీకాంత్ గౌడ్ ను అచ్చంపేటకు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్ల నిర్మాణాలకు అటవీ అనుమతుల్లో నిర్లక్ష్యం వద్దు

- పర్మిషన్ల కోసం స్పెషలాఫీసర్ నియామకం
- రాష్ట్ర ప్రగతికి ప్రతిబంధకంగా గత ప్రభుత్వ ధోరణి
- అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలపై మంత్రులు కోమటిరెడ్డి, కొండా సమీక్ష



**జనపదం, సెక్రటేరియట్** : అటవీ అనుమతులు లేక రహదారుల నిర్మాణాలు ఆగిపోతే రాష్ట్ర ప్రజల అభివృద్ధి, జీవన ప్రమాణాల పెంపునకు ఆటంకంగా మారుతుందని ఆర్అండ్ బీ మినిష్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సచివాలయంలోని మంత్రి కోమటిరెడ్డి ఛాంబర్ లో అటవీశాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు అనుమతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అనుమతుల సాధనలో ఆలస్యంపై ఇరువురు మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా ఏడు రోడ్డు ప్రాజెక్టు పనులు, నాలుగేళ్ల నుంచి ఒకటి, మూడేళ్ల నుంచి 20 మొత్తం 31 ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని చెప్పారు. ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇలాంటి రహదారులు అటవీ అనుమతులు లేక ఆగిపోవడం బాధాకరమని మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఐదేండ్లుగా ఇన్ని అనుమతులు పెండింగ్ లో ఉంటే ఇరు శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రాష్ట్ర ప్రగతికి ప్రతిబంధకంగా మారడం దారుణమన్నారు. ఇక నుంచైనా మరింత కృషి చేసి అటవీ అనుమతులు సాధించాలని అధికారులకు సూచించారు. అటవీ అనుమతుల సాధనను పర్యవేక్షించేందుకు ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో ప్రత్యేకంగా ఎస్ఈ స్థాయి అధికారిని నియమిస్తామని మంత్రి కోమటిరెడ్డి సహచర మంత్రి కొండా సురేఖకు తెలిపారు. కేంద్రం నుంచి అనేక రోడ్లకు అనుమతులు సాధించినప్పటికి అటవీ అనుమతులు లేక ఆగిపోవడంతో కొత్త రోడ్ల మంజూరీ గురించి ఆడగడం ఇబ్బందిగా మారిందన్న కోమటిరెడ్డి రాష్ట్రానికి మరిన్ని జాతీయ రహదారులను మంజూరీ చేయించాలంటే ముందు మంజూరైన రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు .మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. డీఎఫ్ఓల స్థాయిలో ఉన్న 11 అటవీ అనుమతుల ఫైళ్ల ఆలస్యంపై అధికారులను ప్రశ్నించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ఫైళ్ల క్లియరెన్స్ లో అనవసర ఆలస్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని కోమటిరెడ్డికి హామీ ఇచ్చారు. అటవీ అనుమతులను వేగంగా సాధించేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా పర్యవేక్షణాధికారులను నియమించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డో బ్రియల్ కు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బీ అటవీ అనుమతులను కోఆర్డినేట్ చేసేందుకు అటవీ శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమించడంతో పాటు..ఫైళ్ళ క్లియరెన్స్ ఆలస్యం కావడానికి గల కారణాలను డీఎఫ్ఓ ల నుంచి వివరణ తీసుకోవాలని పీసీసీఎఫ్ డోబ్రియాల్ ను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న నాలుగు రోడ్డు ప్రాజెక్టు పనులకు సంబంధించిన అటవీశాఖ అనుమతుల ఫైళ్లను సత్వరమే క్లియర్ చేస్తానని కొండా హామీ ఇచ్చారు. రాష్ట్రానికి సంబంధించిన రోడ్డు ప్రాజెక్టుల అటవీ అనుమతులను పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ శాఖ రీజనల్ అధికారి త్రినాథరావు రాష్ట్రానికి సంబంధించిన అటవీ అనుమతుల ఫైళ్లను చిన్న చిన్న అంశాలపై వివరణలు అడుగుతూ కావాలని కాలయాపన చేయడంపై మంత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి జరుగుతుంటే అండగా నిలబడాల్సింది పోయి..ఇలా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ఫైళ్లను జాప్యం చేయడం తగదన్నారు. అంతకు ముందు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పై జరిగిన సమీక్షలో డిసెంబర్ చివరికల్లా ఒక స్లాబ్ ను పూర్తి చేయాలని మోర్త్ ఆర్ ఓ కృష్ణప్రసాద్, ఎస్ఈ ధర్మారెడ్డికి సూచించారు. సమావేశంలో పాల్గొన్న గా యత్రి యాజమాన్యం మంత్రి ఆదేశాలను పాటిస్తామన్నారు. సమీక్షలో ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, అటవీశాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి రెవెన్యూ హరీష్, పీసీసీఎఫ్ డోబ్రియాల్, ఈఎన్సీ, సీఈ లతో పాటు మోర్త్ ఆర్ఓ కృష్ణప్రసాద్, ఇతర అటవీ, ఆర్ బీ, ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కళకు ఆయువు కనకరాజు

- సంస్కృతి పరిరక్షణలో ఆయన పాత్ర గొప్పది
- ఎస్పీ శ్రీనివాసరావు నివాళి

**జనపదం, ఆసిఫాబాద్** : ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయాల్లో అంతర్భాగమైన గుస్సాడి నృత్యాన్ని అభివృద్ధి చేసి మరొక తరానికి అందించిన గొప్ప వ్యక్తి పద్మ శ్రీ కనకరాజు అని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు కొనియాడారు. గుస్సాడి నృత్య అభివృద్ధిలో కనకరాజు చేసిన కృషిని గుర్తించిన కేంద్రం ఆయనకు పద్మశ్రీ పురస్కారంతో సత్కరించిందని చెప్పారు. దీంతో కనకరాజు గుసాడి కనకయ్యగా సుపరిచితులయ్యారని చెప్పారు. అధికార లాంఛనాలతో నిర్వహించిన కనకరాజు అంత్యక్రియల్లో పాల్గొన్న శ్రీనివాసరావు మార్లవాయిలో ఆయన పార్థివదేహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కనకరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్నిచ్చారు.






## సర్కారు స్కూళ్లను ఉన్నతంగా తీర్చిదిద్దుదాం

- విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రణాళికలు
- మంత్రి పొన్నం ప్రభాకర్
- మోడల్ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ

**జనపదం, కరీంనగర్** : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు పలు కీలక మార్పులు చేస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. శనివారం చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో విద్యార్థులకు షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. చిగురుమామిడి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1098 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కలెక్టర్ చొరవతో షూలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే కరీంనగర్ జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పార్లమెంట్ ఎన్నికలు, వేసవి సెలవులకు ముందే పాఠశాలల్లో మార్పులు తేవాలనే ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాల కింద అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. అలాగే మోడల్ స్కూల్లో పని చేస్తున్న అధ్యాపకులకు 11 సంవత్సరాల తర్వాత 19 వేల మంది ఉపాధ్యాయులకు, 35 వేల మందికి బదిలీలు చేపట్టామన్నారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో అద్దె చెల్లించామన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కూడా చెల్లిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తెలుగు భాషతోపాటు హిందీ, ఇంగ్లిష్ భాషల్లో పట్టు సాధించాలని, అప్పుడే విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్నారు. కరీంనగర్ జిల్లా నుంచి ప్రధానమంత్రిగా ప్రాతినిధ్యం వహించిన మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహా రావు 14 భాషల్లో మాట్లాడేవారని, ప్రతి విద్యార్థి కూడా పలు భాషలపై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, డీఈవో జనార్దన్ రావు, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్, ఎంఈవో పావని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి
- రైతులకు ఇబ్బంది లేకుండా యాసంగిలో ఎరువుల సరఫరా
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**జనపదం, హైదరాబాద్** : ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైన నేపథ్యంలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేర టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు, సన్నబియ్యం నిర్ధారణ చేసే పరికరాలు ప్రతీ కొనుగోలు కేంద్రానికి చేరాయా, లేదా అనేది చూసుకోవాలన్నారు. శనివారం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మార్క్ ఫెడ్, మార్కెటింగ్ అధికారులతో ధాన్యం, పత్తి తో పాటు ఇతర పంటల కొనుగోళ్ళపై సమీక్ష నిర్వహించారు. పెసర కొనుగోళ్లు పూర్తి కావొచ్చాయని, ఇప్పటికే రూ. 8.03 కోట్లు విలువైన 924.85 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని, ఇంకా ఒకట్రెండు మార్కెట్లలో మాత్రమే పెసరు పంట వస్తుందని, అంతేకాకుండా రూ.35.86 కోట్లు వెచ్చించి 4,793 రైతుల వద్ద నుండి 7330.50 మెట్రిక్ టన్నులు సోయాచిక్కుడు కొనుగోలు చేశామని, ఇంకా 50 వేల టన్నులు వచ్చే అవకాశముందని మార్కెఫెడ్ అధికారులు మంత్రి తుమ్మలకు వివరించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పంట కొనుగోళ్లు పూర్తి కాగానే, ఎక్కడ ఏ మార్కెట్లలో ఎక్కువ రేటు ఉందో విచారించి, డిస్పోసల్ చేసేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. ఎరువుల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి ప్రతియేటా మార్క్ ఫెడ్ కు నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులను సహేతుక పద్ధతుల ద్వారా నిర్వహించాలన్నారు. ఏటా పెరిగే ఖర్చుల భారాన్ని తగ్గించేలా ప్రయత్నించాలన్నారు. రైతులకు ఇబ్బంది రాకుండా వచ్చే యాసంగిలో కూడా ఎరువుల సరఫరా సక్రమంగా అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. పత్తి ఎంఎస్ పీ కొనుగోలుకు సంబంధించి నాణ్యత ప్రమాణాలపై రైతులకు మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అవగాహన కల్పించాలన్నారు. మార్కెటింగ్ అధికారులు నిరంతరం ఆయా మార్కెట్ యార్డులలోని కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబంధనల ప్రకారం పత్తిని కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పత్తి రైతులు తేమ విషయంలో పడుతున్న ఇబ్బందులను సీఎండీ, సీసీఐ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్తిలో తేమశాతం ఎక్కువ ఉన్నా కూడా సీసీఐ వారే కొనుగోలు చేసేలా చూడాలన్నారు.



## ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి తో కోమటిరెడ్డి భేటీ

**ఏపీ మంత్రి దృష్టికి ఆర్ఆర్ఆర్, మూసీ పునరుజ్జీవ పనులు**

**జనపదం, బ్యూరో** : రాష్ట్ర అండ్అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో భేటీ అయ్యారు. ఇందులో ఇరు రాష్ట్రాల తాజా రాజకీయ పరిస్థితులతో పాటు..ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఆర్ఆర్, మూసీ శుద్దీకరణ గురించి వాసంశెట్టి సుభాష్ కు వివరించారు. కాగా ఏపీతో అనుసంధానించే ఎన్.హెచ్-65 విషయంలో కోమటిరెడ్డి చూపిన చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య రవాణా పరిస్థితులు మరింత మెరుగుపడతాయని వాసంశెట్టి సుభాష్ అభిప్రాయపడ్డారు.

# “మహా‘ బరిలో ఆప్ దూరం..

- ఎంవీఏ అభ్యర్థుల కోసం ప్రచారం
- వెల్లడించిన అరవింద్ కేజ్రీవాల్




జనపదం, బ్యూరో: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయించింది. అయితే ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ-ఎస్పీ, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ విషయాన్ని శనివారం తెలిపారు. 'పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మహారాష్ట్ర ఎన్నికల్లో ఎంవీఏ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తారు. ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్రలో పోటీ చేయదు' అని ట్వీట్ చేశారు. కాగా, మహారాష్ట్రలో అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారం కోసం శివసేన (యూబీటీ), ఎన్సీపీ-ఎస్పీ తమ పార్టీని సంప్రదించినట్లు ఆప్ వర్గాలు తెలిపాయి. అలాగే జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని అధికార జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) తరఫున కూడా అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని చెప్పారు. మరోవైపు మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది. జార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 23న రెండు రాష్ట్రాల్లో ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.





# నగరాన్ని రక్షించండి..

- మూసీ పునరుజ్జీవం తర్వాత..
- డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి సుందరీకరణ చేపట్టండి
- ఇళ్లను కూల్చి మూసీని సుందరీకరిస్తామంటే ఒప్పుకోం
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్
- ముషీరాబాద్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**జనపదం, హైదరాబాద్ సిటీ:** మూసీ పరివాహక ప్రాంతాల్లో చుట్టుపక్క ఇళ్లలో ఓపెన్ డ్రైనేజీలు ఉన్నాయి వీటిని ఎస్టీపీలతో అనుసంధానం చేయకుండా మూసీని ఎలా సుందరీకరిస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రూ.1.50 లక్ష కోట్లతో మూసీనదిని పునరుజ్జీవం చేస్తామని పదే పదే చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి పేదల ఇళ్లను కూల్చి సుందరీకరణ చేపడతామంటే తాము దానికి ఒప్పుకోమన్నారు. ముందుగా నగరాభివృద్ధి విషయంలో అన్ని పార్టీలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి నిధులు విడుదల చేసి నగరాన్ని రక్షించాలని సీఎంకు సూచించారు. శనివారం ముషీరాబాద్, ఆడిక్ మెట్ ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కిషన్ రెడ్డి.. రేవంత్ సర్కార్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలపై మండిపడ్డారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు, కార్మికులకు బిల్లులు, జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుందని ఆరోపించారు. అలాంటి పరిస్థితుల్లో మూసీ సుందరీకరణ ఎలా చేపడతారని ప్రశ్నించారు. ముందుగా సకాలంలో బిల్లులు, కార్మికులకు వేతనాలు చెల్లించే ఆలోచన చేయాలని సూచించారు. నగరంలో అభివృద్ధి పనులకు టెండర్లను పిలిస్తే కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం దుష్టపన్నాగమేనని అభివర్ణించారు. నగరంలో చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఫలితంగా చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ ఇళ్లలోకి చేరుతుందన్నారు. ఇంతవరకూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయాలన్న ఇంగిత జ్ఞానం గతంలో బీఆర్ ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకుంటే రానున్న రోజుల్లో డ్రైనేజీ సమస్య పెద్దగా మారి నగరానికి పెను శాపంగా పరిణమించే అవకాశం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

**అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు..**

ముషీరాబాద్ లోని ఆడిక్ మెట్ డివిజన్, లలిత నగర్ గ్రేవీయార్డ్ లో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ లో రెండో ఫ్లోర్ ను ప్రారంభించారు. బాదంగల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ వార్డు కార్యాలయం, వాలీ బాల్ గ్రౌండ్ లో ఓపెన్ జిమ్, స్టేజ్ సిట్టింగ్ గ్యాలరీలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ సుప్రియా, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులున్నారు.

# సీఎం తీరుతోనే రోడ్డెక్కారు..

**కానిస్టేబుల్స్ కుటుంబాలు బయటకు రావడానికి రేవంతే కారణం**
**హోంశాఖ నిర్వహిస్తోన్న ముఖ్యమంత్రి ఫెయిల్ అయ్యారు..**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి..**



**జనపదం, హైదరాబాద్ సిటీ:** సీఎం తీరుపై విసుగు పుట్టే పోలీసుల కుటుంబాలు రోడ్డెక్కాల్సి వచ్చిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రక్షకభటులే న్యాయం కావాలని రోడ్డు ఎక్కటం బాధాకరమని, పోలీసులు రోడ్డు ఎక్కటం చరిత్రలోనే మొదటిసారని, రేవంత్ రెడ్డి ప్రజాపాలన తాలూకు ఫలితాలు ఇలాగే ఉంటాయని దుయ్యబట్టారు. హోంమంత్రి లేకపోవటం వలన కానిస్టేబుల్స్ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి దాపురించిందన్నారు. యూనిఫాం వేసుకుని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి తెలంగాణలో వచ్చిందని, అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరం అన్నారు. ఏక్ పోలీస్ వ్యవస్థపై సీఎం రేవంత్ మాటను నిలబెట్టుకోవాలని, 18 రోజులకు 4 రోజులు కుటుంబంతో గడిపే పాత పద్ధతిని కొనసాగించాలన్నారు. పిల్లలు కూడా తండ్రులను గుర్తుపట్టని పరిస్థితులు పోలీస్ కుటుంబాలవి అని, మహిళలపై అఘాయిత్యాలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారాయన్నారు. డీజీపీ స్థాయి అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### ఇతర పనులకు వాడొద్దు..

- సునీతా లక్ష్మారెడ్డి



దేశంలో పోలీసులే నిరసన చేపట్టడం ఇది మొదటిసారని సబితా పేర్కొన్నారు. పోలీసులతో ఇళ్లలో అన్ని పనులు చేయిస్తున్నారని, పోలీస్ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వం కోరుతున్నామన్నారు. సచివాలయం ముందు రోజూ ధర్నాలు జరగటం బాధాకరమని, రాష్ట్రంలో ప్రజాపాలన ఉందా? అనే అనుమానం కలుగుతోందన్నారు.

### ఎప్పుడూ చూడలేదు..

-ఎమ్మెల్సీ వాణీ దేవి



పోలీస్ వ్యవస్థ లో జరుగుతున్న తీరును చూస్తుంటే మనస్సు కలచి వేస్తుందని, గతంలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు చూడలేదని ఎమ్మెల్సీ వాణీ దేవి అభిప్రాయపడ్డారు. పోలీస్ లు ధర్నాలకు రావడం చరిత్రలో ఇదే మొదటి సారి కావచ్చని, కానిస్టేబుల్ ల భార్యలు, కుటుంబ సభ్యులు ఈ విధంగా ధర్నాలు చేసిన ఘటన మాత్రం ఎక్కడ ఉండదన్నారు. ముఖ్యమంత్రి వద్దనే ఈ పోలీస్ వ్యవస్థ ఉందని, దానిపై ముఖ్యమంత్రి దీనిపై దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ వ్యవస్థ ను కాపాడుకోవాలని, కరోనా సమయంలో కూడా ఇలాంటి ఘటనలు జరుగలేదన్నారు. కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి కుటుంబ సభ్యులతో వారు ఉండకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయన్నారు.



# ఆస్తులు కాపాడుకోవడానికే చేరికలు..

**ఎమ్మెల్యేలకు ఎలాంటి హామీలు ఇవ్వలేదు..**
**గంగిరెడ్డి దూరమవడం బాధాకరం..**
**పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్**

**జనపదం, జగిత్యాల :** కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీపై ప్రేమతో రావడం లేదని వారి అక్రమాస్తులను కాపాడుకునేందుకు, రాజకీయ భవిష్యత్తు కోసం వస్తున్నారని పీసీసీ ప్రచార కమిటీ చేర్మెన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. జాబితాపూర్ గ్రామంలో హత్యకు గురయిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు మారు గంగారెడ్డి చిత్రపటానికి పీసీసీ ప్రచార కమిటీ చేర్మెన్ మధుయాష్కీ గౌడ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అది శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొత్తవారు చేరినంత మాత్రాన ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అవమానించడం అధినాయకత్వం అభిమతం కాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రచార కమిటీ చైర్మన్ గా తనపై ఉందన్నారు. కాంగ్రెస్ లో చేర్చుకున్న, చేరినచోట ఇలాంటి సంఘటన జరగకుండా నాయకత్వంతో మాట్లాడతామని, అసలు సిసలైన నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని అధినాయకత్వానికి చెప్పడం జరిగిందన్నారు. పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉండి అధికారం రావడం కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు నిరుత్సాహంగా ఉండడం బాధాకరం... ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను రక్షించుకోవాల్సిన బాధ్యత మాపైన ఉందన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామని కిషన్ రెడ్డి, కేటీఆర్ మాట్లాడడంతో కాంగ్రెస్ పార్టీని నమ్మి వస్తామన్న కొందరిని చేర్చుకోవడం జరిగిందన్నారు. జీవన్ రెడ్డి పోరాటం చేస్తున్నారని 2014లో బిఆర్ఎస్ ప్రభంజనంలో ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ గెలిచారని అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలకు వారు పేర్కొన్న విధంగా పార్టీ పదవులు ఎక్కడ ఇవ్వలేదన్నారు.

# పోయేకాలం...

(**మొదటిపేజీ తరువాయి**) ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ పలు పోలీస్ బెటాలియన్లలో ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద నాగార్జున సాగర్ హైవేపై బెటాలియన్ పోలీసు కుటుంబాలు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడికి చేరుకున్న సాధారణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. బెటాలియన్ పోలీసు కుటుంబాలపై మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో డీసీపీ తీరుపై మండిపడ్డ నిరసనకారులు సాగర్ రహదారిపై రాకపోకలు స్తంభింపజేశారు. ఇటు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ దగ్గర పోలీసులు ధర్నాకు దిగారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తమకు విధులు వేసి మా సంసారాన్ని కుటుంబానికి దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాతో కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేయిస్తున్నారు.. అలాగే, పెద్ద అధికారుల ఇళ్లలో పాచీ పనులు, బోల్లు తోమడం, ఇళ్లు ఊడవడం, పిల్లలను స్కూల్ కి పంపడం, మందు తాగి పబ్బులో పడిపోతే తీసుకురావడంలో లాంటి వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. మాపై ఆంధ్రా అధికారుల పెత్తనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రోడ్డెక్కిన కానిస్టేబుల్స్ భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే నల్లగొండ జిల్లాలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో సిబ్బంది మరోసారి నిరసన చేపట్టారు. నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఆందోళన చేస్తున్న తమతో పాటు తమ కుటుంబ సభ్యుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ కానిస్టేబుళ్లు ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బెటాలియన్ నుంచి రోడ్డుపైకి ర్యాలీగా వచ్చే ప్రయత్నం చేసిన కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులను పోలీసులు బారికేడ్లు వేసి అడ్డుకున్నారు.

**ఆందోళనల వెనక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు : డీజీపీ**

రాష్ట్రంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై డీజీపీ జితేందర్ తీవ్రంగా స్పందించారు. ఆందోళనల వెనుక రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక శక్తులున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుళ్ల సెలవులపై పాత పద్ధతినే అమలు చేస్తామని చెప్పినప్పటికీ ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని డీజీపీ ఘాటుగా హెచ్చరించారు.

### బెటాలియన్ కుటుంబ సభ్యుల డిమాండ్లివే....

- మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి.
- ఏక్ పోలీస్ విధానం అమలయ్యే వరకు ఫ్యామిలీ వెల్ఫేర్ సోషల్ పాటు కల్పించాలి.
- బ్రిటిష్ కాలం నాటి విధానాలను ప్రస్తుత కాలానికి మార్చాలి.
- ఒకే చోట ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇచ్చి, కుటుంబాలకు కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరీ నశించాలి.
- ఉన్నతాధికారుల ఇండ్లలో బానిస బతుకుల నుండి విముక్తి కల్పించాలి.
- హోంశాఖ మీ చేతుల్లోనే ఉంది.. తమ బతుకులు కూడా సీఎం చేతుల్లోనే ఉన్నాయంటూ నినాదాలు ప్లకార్డులు ప్రదర్శించారు.

# సీఎం సారు.. మా తల్లుల బాధ అర్థం చేసుకోండి

**ఇబ్రహీంపట్నంలో రోడ్డెక్కిన పోలీస్ కుటుంబాలు**
**సాగర్ రహదారిపై రాస్తారోకో..**
**బైఠాయింపు**
**మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి మాటలతో తీవ్ర ఉద్రిక్తత**



జనపదం, ఇబ్రహీం పట్నం: 'సీఎం సారు.. మా తల్లుల బాధ అర్థం చేసుకోండి" అంటూ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబాలు రోడ్డెక్కాయి. ఇబ్రహీంపట్నంలోని సాగర్ రహదారిపై 3వ బెటాలియన్ కానిస్టేబుల్ భార్య పిల్లలతో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేపట్టారు. ఏక్ స్టేట్–ఏక్ పోలీస్ అనే నినాదంతో రోడ్డుపైకి చేరుకుని ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని రోడ్డుమీద బైఠాయించారు. కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల ధర్నాతో సాగర్ రహదారిపై కిలోమీటర్ల మేరా ట్రాఫిక్ స్తంభించింది. ర్యాలీ నిర్వహిస్తున్న వారిని మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి అడ్డుకోవడంతో పాటు వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్క సారిగా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు తిరగబడి పోలీసుల మీదకు చొచ్చుకెళ్ళారు. పోలీసు కుటుంబ సభ్యులను పోలీసులే అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముందుకు వెళ్లడంతో ఆమె వెనక్కు తగ్గారు. పరిస్థితులు చేయిదాటే క్రమంలో స్థానిక పోలీసులు ఆందోళన చేపడుతున్న పోలీసుల కుటుంబ సభ్యులతో చర్చించి ఆందోళన చేయవద్దని వారించారు. ఈ సందర్భంగా పోలీసుల భార్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే పోలీసు విధానం ఉండాలని డిమాండ్ చేశారు. మా భర్తలకు ఇష్టారీతిగా డ్యూటీలు వేసి మాకు, మా కుటుంబాలకు దూరం చేస్తున్నారని, వారిని బానిసలుగా మారుస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మా భర్తలను బెటాలియన్ లోపల కూలీ పనులు చేయిస్తున్నారని, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేపిస్తున్నారని అన్నారు. పోలీసు డ్యూటీకి మా భర్తలు చేస్తున్న పనికి సంబంధం లేదని మండిపడ్డారు. ఇంటికి అప్పుడప్పుడు వచ్చే తండ్రిని చూసి తమ పిల్లలు బంధువులుగా ఫీల్ అవుతున్నారని, ఇంకొన్నాళ్లు పోతే తండ్రికి, పిల్లలకు సంబంధం లేకుండా పోతుందేమోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగా లేకున్నా ఆసుపత్రులకు తీసుకోని పోయే పరిస్థితి లేదని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో ఉన్న పోలీస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచాలని డిమాండ్ చేశారు. తమ భర్తల డ్యూటీ విషయంలో ఇటీవల పోరాటానికి దిగిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులను అరెస్టు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.

# చూడకుండానే ఓకేనా..?

(**మొదటిపేజీ తరువాయి**) ఎవరు ఆదేశాలు ఇచ్చారు.. అప్పుడు ఇరిగేషన్ మంత్రి ఎవరు అని కూపీ లాగారు.

**హరీష్ పాత్రపై ఆరా..?**

కాఫర్ డ్యామ్ కు పేమెంట్లు చేయొద్దని అగ్రిమెంట్‌లో ఉన్నా నిర్మాణ సంస్థకు ఎందుకు చెల్లించారన్న కమిషన్ ప్రశ్నించింది. జీవనది కావడంతో కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కాఫర్ డ్యామ్‌కూ చెల్లింపులు చేశారని సీఈ తెలిపారు. కాగా, చెల్లింపులు చేయాలని ఎవరు ఆర్డర్ చేశారని కమిషన్ తెలుపగా, కాఫర్ డ్యామ్ కెపాసిటీ పెంచడానికి సంబంధించి మీటింగులు జరిగాయి. సీఎం స్థాయిలో నిర్ణయాలు జరిగాయి. ఆ మీటింగ్ మినిట్స్‌లో చెల్లింపులు చేయాలని ఉంది.. ఆ తర్వాత కాఫర్ డ్యామ్ ఎత్తు పెంపులో భాగంగా మంత్రి, ఈఎన్సీ సైట్‌ను పరిశీలించి రివైజ్డ్ చెల్లింపులకు ఆదేశించారు.. ఆ డబ్బును పే చెయ్యలేదు. మేడిగడ్డకు సబ్‌స్టాన్షియల్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారు? పనులు దాదాపుగా పూర్తయి యూజ్ చేసుకోవడానికి వీలుగా ఉంటే ఎస్‌సీసీ ఇవ్వొచ్చు కాదా అని నిబంధనలు చెపుతుండగా అందుకే ఇచ్చామన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ పర్పస్ ఏంటి కమిషన్ ను ప్రశ్నించగా ప్రాజెక్ట్ ఆర్థిక అవసరాలు తీర్చడమే అని సీఈ తెలిపారు. కార్పొరేషన్‌కే ఆస్తుల్లేవు.. ఎక్కడి నుంచి ఆర్థిక సహకారం అందిస్తుందని కమిషన్ ప్రశ్నించారు.

# సింగిల్ డీఏ

- ఉద్యోగులకు దీపావళి కానుక
- కులగణనకు డెడ్ లైన్
- నవంబర్ 30 వరకు పూర్తిచేయాలని నిర్ణయం
- రూ.24,269 కోట్లతో మెట్రో రెండో ఫేజ్
- అతిపేదలకు ఇందిరమ్మ ఇండ్లు..
- ఉస్మానియా ఆస్పత్రికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్
- వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధి పెంపు
- సెంట్రల్ వర్సిటీకి 211 ఎకరాల కేటాయింపు..
- సమావేశమైన మంత్రి మండలి
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేబినెట్

**జనపదం, హైదరాబాద్:** రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి మరో రెండునెలల్లో ఏడాది కానున్న నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన దాదాపు నాలుగు గంటలకు పైగా కేబినెట్ కొనసాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలకు మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ప్రధానంగా మెట్రో రైల్ మార్గాల విస్తరణకు రూ.24,269 కోట్లతో మెట్రో రెండో ఫేజ్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. నాగోల్ – ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రో రైలు నిర్మాణానికి కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఎల్బీ నగర్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైలు విస్తరణ కూడా ఆమోదం తెలిపింది. ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, సమ్మక్క సారలమ్మ గిరిజన వర్సిటీకి 211 ఎకరాలు అప్పగిస్తూ కేబినేట్ అంగీకారం తెలిపింది. అంతేకాదు ఎకరానికి రూ.250 చొప్పున భూమి కేటాయింపులు చేయాలని నిర్ణయించింది. వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధి పెంపునకు అంగీకారం తెలిపింది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమిని బదలాయించింది. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ములుగు జిల్లాలో సెంట్రల్ వర్సిటీకి భూకేటాయింపుపైనా నిర్ణయం తీసుకుంది.

**31న ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు**

మంత్రి మండలి సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. పేదవాళ్లలో అతి పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీపావళి కానుకగా ఈ నెల 31న ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని వివరించారు. అదేవిధంగా దీపావళి పర్వదిన సందర్భంగా ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అలాగే 317 జీవోలో స్పౌస్, హెల్త్, మ్యూచువల్ బదిలీలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. బియ్యం సేకరణపై మిల్లర్ల నుంచి మిగులు బియ్యం సేకరణపై కేబినెట్ లో చర్చించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బియ్యం సేకరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్ల వద్ద పేరుకుపోయిన దాదాపు రూ. 20 వేల కోట్ల విలువైన ధాన్యం క్లియరెన్స్ కు సంబంధించి సబ్ కమిటీ సమర్పించిన నివేదికకు ఆమోదం తెలిపిందన్నారు. 6 వేలకు పైగా ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. పీపీపీ విధానంలో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

**నవంబర్ 30లోపు కులగణన**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్య విధానంలో చేపట్టే మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టు కోసం రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలతో సిద్ధం చేసిన డీపీఆర్‌ను కేంద్రానికి నివేదించనున్నామన్నారు. జీవో 317 కు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల మేరకు ఉద్యోగుల మెడికల్, స్పౌజ్, మ్యూచువల్ బదిలీలకు ఆమోదం తెలిపారు. జీవో 46 కు సంబంధించి కీలకమైన స్థానికత అంశం రాష్ట్రపతి పరిధిలో ఉన్నందున న్యాయ సలహా తీసుకుని శాసనసభలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నవంబర్ 30 వరకు కుల, ఆర్థిక, సామాజిక గణన సర్వే పూర్తి చేయాలి. ఇందుకోసం 80 వేల మంది ఎన్యుమరేటర్లను నియమించి నవంబర్ 4 నుంచి 19 వరకు రాష్ట్రమంతా ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పరిధిలో చేపట్టాల్సిన రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 25 నుంచి 28 వేల కోట్లు అవసరమని అంచనా వేయగా పీపీపీ విధానంలో పూర్తి చేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. దీపావళి కానుకగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇళ్ల మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో స్టోరేజీ కెపాసిటీ తగ్గిపోతున్న కారణంగా వాటిల్లో సిల్ట్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని, పైలట్ ప్రాజెక్టుగా మొదట కడెం ప్రాజెక్టులో చేపట్టనున్నట్లు తెలిపారు.

# పరాకాష్టకు అసంతృప్తి..

(**మొదటిపేజీ తరువాయి**) తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని ధ్వజమెత్తారు. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు మూటలు నింపుకునే పనిలో మునిగి తేలుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్ లో కాంగ్రెస్ ను మట్టికరిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**భారీగా చేరికలు..**

కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరఫున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద ఇవాళ హైదరాబాద్ లోని నందినగర్ లో కేటీఆర్ నివాసంలో ఆయన సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వారితోపాటు కొడంగల్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు వంద మంది ఇవాళ బీఆర్ఎస్ లో చేరారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com